TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 297 | శుక్రవారం జూలై 04 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

# రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం





- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు

**న్యూఢిల్లీ,జూలై 3:**
భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు.

మిగతాద్ది 2 లో

## పెట్టుబడుల ఆకర్షణలో

# ముందున్న తెలంగాణ



- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్

**రంగారెడ్డి,జూలై 3 :**
హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు.

మిగతాద్ది 2 లో

## యశోద ఆస్పత్రికి వెళ్లిన మాజీ సీఎం కేసీఆర్



**హైదరాబాద్:**
భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వైద్య పరీక్షల కోసం యశోద ఆస్పత్రికి వెళ్లారు. కేసీఆర్‌కు వైద్యులు పలు పరీక్షలు చేస్తున్నారు. ఆయన వెంట సతీమణి శోభ, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్ వెళ్లారు. గతంలోనూ కేసీఆర్ యశోద ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకున్నారు.



## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

### ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు

**హైదరాబాద్,జూలై 3:**
తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు.



## కేసీఆర్ తోనే లెక్క... హరీష్ రావు, కేటీఆర్ తో మాకు సంబంధం లేదు: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్ డెస్క్:**
బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, హరీష్ రావులను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.కేసీఆర్ అసెంబ్లీకి రావాలని.. కేసీఆర్ వస్తే అన్ని అంశాలపై చర్చ జరుపుతామని అన్నారు. హరీష్ రావు, కేటీఆర్ తో తమకు సంబంధం లేదని.. వాళ్ళు లెక్కలోకి రారని.. కేసీఆర్ తోనే లెక్క అని అన్నారు మంత్రి కోమటిరెడ్డి.కేసీఆర్, తాము ఉద్యమంలో పనిచేశామని.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. హరీష్ రావు ఉత్తి ఎమ్మెల్యే మాత్రమే అని.. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదని అన్నారు

2 లో

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక ఎన్నికలు వద్దు: ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్:**
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జులై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామని భారాస ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామన్న సీఎం ఇంకా స్పందించలేదన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీల్లేదని పేర్కొన్నారు. భాజపాపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఖర్గేకు లేఖ రాస్తున్నట్లు తెలిపారు. "జులై 8 లోపు అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలి. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. బీసీ రిజర్వేషన్ల కోసం భారాస సహకరిస్తోంది. గోదావరి-బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోంది" అని కవిత అన్నారు.

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు



**హైదరాబాద్,జులై 3:**
తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి.

2 లో



## హైదరాబాద్ లో మరో నాలుగు స్కైవాక్ లు.. ఏ ఏరియాల్లో అంటే..

**హైదరాబాద్ :**
హైదరాబాద్ లో మరో నాలుగు స్కై వాక్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు హెచ్ఎండీఏ కమీషనర్ అహ్మద్. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మెట్రోరైలు ఈస్ట్, వెస్ట్ స్టేషన్లతోపాటు రేతిఫైల్, కీస్ హైస్కూల్ బస్టాప్ లను కలిపే విధంగా స్కైవాక్ రూపొందించామని తెలిపారు.



2 లో

## గ్రూప్-1 పిటిషన్లలో ఆరోపణలు అవాస్తవం - హైకోర్టులో టీజీపీఎస్సీ వాదనలు

**హైదరాబాద్:**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్-1 పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. భోజన విరామం అనంతరం టీజీపీఎస్సీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు.

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

### టీచర్ ప్రమోషన్ల గిర్ష్ట వయోపరిమితి పెంపు

అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్వాడి టీచర్లుగా ప్రమోషన్ పొందే హెల్పర్ల గరిష్ట వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం వల్ల 45 ఏళ్లు దాటిన హెల్పర్లకు ప్రయోజనం చేకూరనుంది. సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్యలో 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లు ఉన్నారు. వీరందరికీ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ దక్కే అవకాశం ఉంది. టీచర్లుగా ప్రమోషన్ పొందాలి అనుకునే అంగన్వాడి హెల్పర్ల గరిష్ట వయసును 50 ఏళ్లకు పెంచే ఫైలుపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేసింది. త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి సీతక్కకు అంగన్వాడి యూనియన్ లు ధన్యవాదాలు తెలిపారు.

## సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

### - ముందస్తు చెల్లింపు జరిమానాలకు ఆర్‌బిఐ బ్రేక్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు అందుబాటులో ఉండేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జనవరి 1, 2026 నుంచి కొత్తగా ఇచ్చే లేదా పునరుద్ధరించే ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకూడదని ఆర్‌బీఐ తెలిపింది. ఈ నిర్ణయం ఎంఎస్ఇలకు ఆర్థిక సౌలభ్యాన్ని, స్వేచ్ఛను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో అండ్ స్మాల్ / మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్వాగతించింది. ఈ విధానం గతంలో రిటైల్ రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలను నిషేధించిన ఆర్‌బీఐ ఆదేశానికి అనుగుణంగా ఉంది. రుణ గ్రహీతల హక్కులను కాపాడడం, రుణ మార్కెట్‌లో ఆర్థిక చేరికను ప్రోత్సహించడం పట్ల ఆర్‌బీఐ తన నిబద్ధతను మరోసారి గుర్తు చేసింది. ఈ నిర్ణయం ఓ÷ూఇలకు మరింత సౌలభ్యం, ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని, దీనివల్ల వ్యాపారులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన రుణ ఆప్షన్లను ఎంచుకుంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బీఐ తన నోటిఫికేషన్‌లో సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు సౌకర్యవంతమైన రుణ సౌలభ్యం చాలా ముఖ్యమని పేర్కొంది. బ్యాంకులు, ఔఃఈఅలు అనుసరిస్తున్న పద్ధతులను తమ పర్యవేక్షణ సమీక్షల్లో గుర్తించినట్లు తెలిపింది. ప్రధానంగా ముందస్తు చెల్లింపు జరిమానాలు రుణగ్రహీతలకు అసౌకర్యాన్ని కలిగించడమే కాక, ఒప్పంద వివాదాలకు కూడా దారితీస్తున్నాయని వెల్లడించింది. కొన్ని బ్యాంకులు, ఔఃఈఅలు రుణ ఒప్పందాల్లో పరిమితి కలిగించే నిబంధనలు చేర్చి, రుణ గ్రహీతలకు తక్కువ వడ్డీ రేట్లు లేదా మెరుగైన సేవల కోసం ఇతర రుణదాతల వైపు మళ్లకుండా అడ్డుకుంటున్నాయని ఆర్‌బీఐ బుధవారం రాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇలాంటి పద్ధతులు రుణ గ్రహీతల ఎంపిక స్వేచ్ఛను, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని దెబ్బతీస్తాయని హెచ్చరించింది. ఈ ఆంక్షల నుంచి కొన్ని రకాల రుణదాతలకు మినహాయింపు ఇచ్చారు. స్మాల్ ÷నాన్స్ బ్యాంకులు, రీజినల్ రూరల్ బ్యాంకులు, టైర్3 ప్రైమరీ (అర్బన్) కో ఆపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర, కేంద్ర కో-ఆపరేటివ్ బ్యాంకులు, మిడిల్ లేయర్ ఔఃఈఅలు ఉన్నాయి. దీంతోపాటు ఇప్పటికే రూ.50 లక్షల వరకు రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకుండా నిషేధించబడ్డాయి. క్యాష్ క్రెడిట్ లేదా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాల విషయంలో రుణ గ్రహీత ఒప్పందంలో నిర్దేశిరచిన వ్యవధిలో సౌకర్యాన్ని పునరుద్ధరించ కూడదని బ్యాంకుకు ముందస్తు సమాచారం ఇస్తే, సౌకర్యం గడువు తేదీన రద్దు అయితే, ముందస్తు చెల్లింపు జరిమానాలు వర్తించవని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

మొదటి పేజీ తరువాయి

ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## హైదరాబాద్ లో మరో నాలుగు స్కైవాక్ లు.. ఏ ఏరియాల్లో అంటే..

మొదటి పేజీ తరువాయి

కొత్తగా.. కూకట్ పల్లి జేఎన్టీయూ నుంచి మెట్రోస్టేషన్ వరకు, జేఎన్టీయూ నుంచి ప్రగతి నగర్ మార్గంలో వెళ్లేందుకు స్కైవాక్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఉప్పల్ జంక్షన్ వద్ద ఉప్పల్ వెళ్లే మార్గంలో శ్మశాకవాటిక ఉండడంతో స్కైవాక్ ఏర్పాటు చేయకలేకపోయామని.. దీంతో ప్రమాదాలు జరుగుతుండడంతో అక్కడ కూడా స్కైవాక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మెహిదీపట్నం స్కైవాక్ ను ఆగస్టు 15న ప్రారంభిస్తామని.. ఆదాయ వనరులు పెంచుకోవడానికి కొత్తగా కంది, ఫసల్ వాడీ, పెద్ద కంజర్లలో హెచ్ఎండీఏ లేఅవుట్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించామని అన్నారు కమీషనర్ అహ్మద్. హెచ్ఎండీఏ పరిధిలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను సేకరించి పెద్ద పెద్ద లేఅవుట్లు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు అహ్మద్. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్-2050 పనులు 2026 మే వరకు పూర్తి చేస్తామని.. మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్, ఎకానమిక్ డెవలప్మెంట్ ప్లాన్, బ్లూ, గ్రీన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ప్లాన్ పనులు జరుగుతున్నాయని అన్నారు. హెచ్ఎండీఏ పరిధిలో భవన నిర్మాణాలు, లేఅవుట్లు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లకు సంబంధించిన ఫైళ్లు పెండింగ్ లో ఉన్నాయని... జరుగుతున్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేశారు. HMDA పరిధిలో 19 కొత్త పార్కులను ఏర్పాటు చేయడానికి స్థలాలను గుర్తించామని తెలిపారు కమీషనర్ అహ్మద్.

## కస్టమర్లకు అలర్ట్.. ఆ 2 రోజులు యూపీఐ సేవలు పనిచేయవ్..

మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే మెయింటెనెన్స్ కారణంగా జూలై 3 , 2025 అలాగే జూలై 4, 2025 నాడు కస్టమర్లు తమ సేవల నిలిపివేతను ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. ఇందులో భాగంగా జూలై 3 రాత్రి 11 గంటల 45 నిమిషాల నుంచి జూలై 4 తెల్లవారుజామున 1 గంట 15 నిమిషాల వరకు అంటే 90 నిమిషాల పాటు సేవల్లో డౌన్ టైమ్ ఉంటుందని అలర్ట్ చేసింది. బ్యాంక్ వెల్లడించిన సమయంలో యూపీఐ చెల్లింపులు, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మొబైల్ బ్యాంకింగ్ యాప్, గూగుల్ పే, వాట్సాప్ పే, పేటీఎం సహా ఇతర యూపీఐ చెల్లింపు యాప్స్ ద్వారా కూడా హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కస్టమర్లు తమ ఖాతా నుంచి ఎలాంటి చెల్లింపులను చేయలేరని బ్యాంక్ స్పష్టం చేసింది. ఈ సమయంలో రూపే క్రెడిట్ కార్డ్ ద్వారా యూపీఐ చెల్లింపుల్లో కూడా అంతరాయాలు ఉంటాయని బ్యాంక్ వెల్లడించింది. బ్యాంక్ పైన పేర్కొన్న సమయంలో PayZapp వాలెట్ నుంచి చెల్లింపులు నిరంతరాయంగా చేసుకోవచ్చని చెప్పింది. అలాగే ఈ సమయంలో నెట్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు, క్రెడిట్ అండ్ డెబిట్ కార్డ్ చెల్లింపులు సాధారణంగానే పనిచేస్తాయని స్పష్టం చేసింది. అయితే జూలై 4 తెల్లవారుజామున 1.15 గంటల తర్వాత మాత్రం యూపీఐ సేవలు తిరిగి పునరుద్ధరించబడతాయని బ్యాంక్ చెప్పింది. అలాగే కస్టమర్లకు బ్యాంకింగ్ సేవలను మెరుగుపరిచేందుకే ఈ మెయింటెనెన్స్ బ్రేక్ తీసుకుంటున్నట్లు ముందస్తు సమాచారంలో చెప్పింది బ్యాంక్.

## ఫార్ములా ఈ కార్ రేసు కేసులో IAS అరవింద్ కుమార్ కు మరోసారి ఏసీబీ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అరవింద్ కుమార్ ను పోలీసులు ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది.

కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లో ఫార్ములా ఈ కార్ రేసింగ్ పోటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని.. నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపు జరిగిందన్న అభియోగాలపై ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏ1, ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఏ2, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏ3 నిందితులుగా చేర్చారు. ఇప్పటికే కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. 2025, జూన్ లో కేటీఆర్ ను ఏసీబీ రెండోసారి విచారించింది. కేటీఆర్ ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా ఐఏఎస్ అరవింద్ కుమార్ కు ఏసీబీ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం.

## గ్రూప్-1 పిటిషన్లలో ఆరోపణలు అవాస్తవం

### - హైకోర్టులో టీజీపీఎస్సీ వాదనలు

మొదటి పేజీ తరువాయి

"కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమే గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారు"అని కోర్టుకు తెలిపారు.

## కేసీఆర్ తోనే లెక్క... హరీష్ రావు, కేటీఆర్ తో మాకు సంబంధం లేదు: మంత్రి కోమటిరెడ్డి

మొదటి పేజీ తరువాయి

కోమటిరెడ్డి.ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తమ తప్పు ఒప్పులను చెప్పాలని అన్నారు. కేసీఆర్ సలహాలు ఇస్తే స్వీకరిస్తామని.. తప్పులను చూపిస్తే సరిదిద్దుకుంటామని అన్నారు. కేసీఆర్ తోనే తమకు లెక్క అని.. హరీష్ రావు ఎవరో నాకు తెలీదని అన్నారు. రాష్ట్రంలో ట్రాఫిక్ సమస్యపై ప్రెస్ మీట్ లో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ట్రాఫిక్ రద్దీగా ఉన్న రోడ్లను గుర్తించి ప్రేయార్టీ బేస్ పై హ్యామ్ మోడల్ లో రోడ్లను వేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. సీఎంతో చర్చ జరిపి ఈ నెలాఖరు వరకు 15 ప్యాకేజీలు వరకు సెప్టెంబర్ లో పనులు మొదలు పెట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు కోమటిరెడ్డి.

దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో హ్యామ్ మోడల్ రోడ్లు వేశారని.. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 6వేల 500 కోట్ల రూపాయలను రోడ్ల కోసం విడుదల చేశామని అన్నారు. రూ. 15వందల కోట్లతో అప్రోచ్ రోడ్లు లేకుండా గ్రామాలకు లింక్ బ్రిడ్జ్ లు గత ప్రభుత్వం కట్టిందని అన్నారు కోమటిరెడ్డి. రూ. 350 కోట్లతో అప్రోచ్ రోడ్లను వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సింగిల్ రోడ్లను పునరుద్ధరణ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు మంత్రి కోమటిరెడ్డి.

వచ్చే ఎన్నికల నాటికి పెండింగ్ రోడ్లు, హ్యామ్ రోడ్లను పూర్తి చేసి..దేశానికి ఆదర్శంగా నిలుస్తామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల ద్వారా మరణించే వారి సంఖ్యలో ప్రపంచంలోనే ఇండియా మొదటిదని.. దేశంలో తెలుగు రాష్ట్రాలు మొదటి స్థానాల్లో ఉన్నాయని అన్నారు. విజయవాడ రూట్ లో ఆక్సిడెంట్ బ్లాక్ స్పాట్ ను గుర్తించామని.. పనులు నడుస్తున్నాయని అన్నారు. కేసీఆర్ కాంట్రాక్టర్లకు రూ. 3400 కోట్ల రూపాయల బకాయిలు పెట్టి వెళ్ళిపోయారని.. గడిచిన ఐదేళ్లుగా ఒక్క రోడ్డు కూడా వెయ్యలేదని అన్నారు కోమటిరెడ్డి.

ట్రిపుల్ ఆర్ పై నితిక్ గడ్కారీ, ప్రధాన మంత్రి ని కలుస్తానని.. ట్రిపుల్ ఆర్ కోసం 96 శాతం ల్యాండ్ అక్విజిషన్ చేశామని.. కొత్త టెండర్లు పిలుస్తామని అన్నారు కొమటిరెడ్డి. సదరన్ పార్ట్ ట్రిపుల్ ఆర్ ప్రాసెస్ త్వరలోనే మొదలు పెడతామని.. రీజినల్ రింగ్ రోడ్డు ను మూడేళ్లలో పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామని అన్నారు. 40:60 శాతం ప్రకారం హ్యామ్ రోడ్లు NHA మోడల్ లో అందుబాటులోకి రాబోతున్నాయని.. హ్యామ్ రోడ్లలో టోల్ అనే ప్రసక్తే లేదని.. కేవలం రెండు రూట్ లలో మాత్రమే టోల్ ప్రపోజల్ ఉందని అన్నారు కోమటిరెడ్డి.

## రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం

మొదటి పేజీ తరువాయి

అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును

స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

## పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.

'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్‌స్టలెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు.

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

మొదటి పేజీ తరువాయి

కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు

ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ముఖ్య నేతల మౌనమెందుకు

**- బీసీల ఓట్లు కావాలి కాని వాళ్లకు రాజకీయ రిజర్వేషన్లు వద్దా**

**- మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ లోనే రిజర్వేషన్లపై స్పష్టతనివ్వాలి**

**- రైల్ రోకోకు ప్రతి ఒక్కరూ మద్దతునివ్వాలి**

**- రైల్ రోకో పోస్టర్ ఆవిష్కరణ**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 03 :
బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై కాంగ్రెస్ అగ్రనేతలు ఎందుకు నోరు విప్పడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న తలపెట్టిన రైల్ రోకో పోస్టర్ ను గురువారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీసీ సమాజం ఉద్యమాలకు దిగివచ్చి రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, శాసన మండలిలో రెండు బిల్లులు ప్రవేశ పెట్టి పాస్ చేసిందన్నారు. ఈ బిల్లులు నెలల తరబడి కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్నా కాంగ్రెస్ అగ్రనేతలు వాటిపై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదో చెప్పాలన్నారు. మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంట్ లో సభ్యులుగా ఉన్నా ఇప్పటి వరకు ఒక్కసారి కూడా ఈ అంశంపై




మాట్లాడలేదన్నారు. బీసీల ఓట్లు కావాలి కాని వాళ్లకు రిజర్వేషన్లు వద్దా అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులు చట్టరూపం దాల్చేందుకు మద్దతునివ్వాలని కోరుతూ ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖార్గేకు లేఖ రాశానని తెలిపారు. కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈనెల 8వ తేదీలోపు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.
స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీని సమాయత్తం చేయడానికి ఏఐసీసీ మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ కు వస్తున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు తేలకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రిజర్వేషన్లపై తేల్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండిపెండెంట్ కమిటీ ఆధ్వర్యంలో చేయించిన కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లులకు ఆమోదం తెలిపేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతూ బుధవారమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు లేఖ రాశానని తెలిపారు. ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకొని బీసీ బిల్లులకు ఆమోదం తెలిపేలా చేయాలని.. తద్వారా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో తొలి విజయం సాధించాలని సూచించారు.

### ఢిల్లీకి వెళ్లే ప్రతి రైల్ ను ఆపేస్తాం

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కోసం ఈనెల 17న రైల్




రోకోకు పిలుపునిచ్చామని గుర్తు చేశారు. ఆ రోజున ఢిల్లీకి వెళ్లే ప్రతి రైల్ ను ఆపేస్తామని తేల్చిచెప్పారు. రైల్ రోకోకు ప్రతి ఒక్కరూ మద్దతునిచ్చి విజయవంతం చేయాలని కోరారు. దక్కన్ నుంచి ఢిల్లీకి వెళ్లే రైళ్లను ఆపి బీసీ రిజర్వేషన్ల సెగ ఢిల్లీకి తగిలేలా చేయాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు కాంట్రాక్టర్ల కోసమే చేపట్టారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. లేఖలు రాస్తే ప్రాజెక్టును ఆపలేరని.. రాష్ట్ర ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు కోవర్టులు ఉన్నారని కూడా ఆయన అన్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం బనకచర్ల విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్న సంగతి కాంగ్రెస్ ఎమ్మెల్యేనే ఎత్తి చూపారని అన్నారు. తెలంగాణ హక్కులను కాలరాసే ఈ ప్రాజెక్టుపై ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నాలు చేయాలన్నారు. రైల్ రోకోకు బీఆర్ఎస్ మద్దతునిస్తుందా అనే ప్రశ్నపై స్పందిస్తూ.. తాను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీని.. రైల్ రోకోకు బీఆర్ఎస్ మద్దతునిస్తుందని అన్నారు. యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# కబ్జాను కాపాడుతున్నది ఎవరు...?

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 03 :
1వ డివిజన్ కాలూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కి పిడిఎయు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, కబ్జా చేస్తూ అధికారుల ఆదేశాలను పదే పదే దిక్కరిస్తూ చేస్తున్న నిర్మాణాన్ని తక్షణమే ఆపి వేయించాలని, అధికారులను తప్పుదోవ పట్టించి తీసుకున్న అనుమతిని రద్దు చేయాలని కోరినారు.
1వ డివిజన్ పరిధిలోని కాలూరు జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేశారని, ఈ కబ్జాల నుండి స్కూలు స్థలాన్ని కాపాడాలని స్కూల్ పూర్వ విద్యార్థులు, గ్రామ అభివృద్ధి కమిటీ, మేము పిడిఎయు విద్యార్థి సంఘంగా మీకు, ఎమ్మెల్యే , మున్సిపల్ కమిషనర్ గతంలోనే ఫిర్యాదు చేసియున్నామన్నారు. కానీ కాలూర్ గ్రామానికి చెందిన ముస్కె సంతోష్ అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, జెడ్.పి.హెచ్.ఎస్. స్కూలుకు సంబంధించిన సుమారు 20 గజాల స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తూ ముస్కె సంతోష్ ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని




మేము ఫిర్యాదు చేస్తే,మున్సిపల్ అధికారులు స్పందించి నిర్మాణ పనులను ఆపివేయించారని తెలిపారు. నాలుగు నెలల తర్వాత గత నెలలో మళ్లీ పనులు ప్రారంభిస్తే మళ్లీ ఫిర్యాదు చేస్తే, అధికారులు అనుమతిచ్చారని తెలిసిందన్నారు.స్కూలు స్థలం కబ్జా జరుగుతుంటే ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నిస్తే, అధికారులను తప్పుదోవ పట్టించి అనుమతి పొందారని, వెంటనే పనులు ఆపివేయిస్తామని ఆరోజు పనులు ఆపివేయించారన్నారు.
తాజాగా నిన్నటి నుండి మళ్లీ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ విషయమై ప్రభుత్వ స్కూలు స్థలాన్ని కబ్జాకు వదిలి, నిర్మించిన ప్రహరీని చూయించి, స్కూలు స్థలాన్ని తన స్థలంగా చూయించి ముస్కె సంతోష్ అనుమతి




పొందాడనీ స్పష్టమవుతున్నదన్నారు. ఈ విధంగా అధికారులకు తెలిపినప్పుడల్లా ఆపివేయడం మరల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ఇంత నిర్లక్ష్యమైన వైఖరి జిల్లా అధికారులకు ప్రభుత్వ స్థలం మీద ఉండడం బాధాకరమన్నారు. తక్షణమే ఇంటి నిర్మాణా అనుమతిని రద్దు చేయాలని,
ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపి వేయించి, ప్రభుత్వ స్కూల్ స్థలాన్ని కాపాడాలని కోరునారు. లేనియెడల విద్యార్థులతో స్కూలు స్థలం కాపాడుటకై విద్యార్థి ఉద్యమాలు చేస్తామని జిల్లా అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎయు నాయకులు సందీప్, సృజన్,సందీప్ లతో తదితరులు పాల్గొన్నారు.

# టైక్వాండోలో జాతీయ పథకాలు సాధించిన క్రీడాకారులకు అభినందనలు

**- ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 03 :
టైక్వాండో ఫెడరేషన్ అఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎనిమిదోవ ఓపెన్ నేషనల్స్ ఛాంపియన్షిప్ లో మన జిల్లాకు పథకాలు సాధించిన ఆమెచూర్ టైక్వాండో అసోసియేషన్ కి చెందిన 38 క్రీడాకాలను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ నారాయ్యనారాయణ సత్కరించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయిలో 24 గోల్డ్ మెడల్స్, 11 సిల్వర్ మెడల్స్, 3 బ్రౌన్స్ మెడల్స్ సాధించడం ఇందూర్ జిల్లాకే గర్వకారణం అన్నారు.ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఇందూర్ క్రీడాకారులు తెలంగాణలో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.క్రీడాకారులు క్రీడాలతో పాటు విద్యలో కూడా ఉత్తీర్ణత సాధించాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అవరోధించగలుగుతారని అన్నారు.క్రీడాకారులను ప్రోత్సాహించేల వారికీ అండగా ఉంటానని త్వరలో మన జిల్లాలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించే క్రీడాకారులను తయారు చేసి ఇందూర్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న టైక్వాండో మాస్టార్ ను మనోజ్ ను అభినందించారు.
ఈ కార్యక్రమంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# భారతీయ జీవితం భీమ సంస్థ - జైత్రయాత్ర కార్యక్రమం



జగిత్యాల రూరల్ (మన వెలుగు) జూలై 03 :
భారతీయ జీవితం భీమ సంస్థ జోనల్ మేనేజర్ పిలుపు మేరకు జూలై 7వ తేదీన "జైత్రయాత్ర" అనే నినాదంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టబడింది. లక్ష పాలసీలు చేయాలనే ఉద్దేశంతో, సంస్థ ప్రతినిధులు ప్రతి గ్రామాన్ని సందర్శించడంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది.
ఈ కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా తక్కలపల్లి గ్రామాన్ని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బలరామ కృష్ణ బ్రాంచ్ మేనేజర్ శుభాకర్ రావు వికాసాధికారులు,నాదం, రాజేష్, శ్రీనివాస్, శ్రీకర్ రావు, ఆంజనేయులు మల్లేశం సందర్శించారు. అక్కడ ఉన్న ఏజెంట్ మిత్రులతో సమావేశమై వారిని ప్రోత్సహించారు.
ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జైత్రయాత్ర కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమం ఏజెంట్స్‌లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, గ్రామీణ ప్రాంతాల్లో భీమా సేవలను మరింత సమర్థవంతంగా విస్తరించేందుకు దోహదపడుతుంది.

# మామూళ్లు వసూలు చేస్తున్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్, సిఐలను వెంటనే సస్పెండ్ చేయాలి

మెట్ పల్లి (మన వెలుగు) జూలై 03 :
కాంగ్రెస్ పార్టీ విలేఖరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎర్రోళ్ల హన్మండ్లు మాట్లాడు తూ గత కొన్ని రోజుల నుండి ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ లక్క జాన్సన్ అనే వ్యక్తి తరచుగా రాములు అనే వ్యక్తిని భయపెట్టి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడు అని ఆరోపించారు, రాములు ఒక వికలాంగుడు ఉండి ఎంత ప్రాధేయపడినా కనికరించ కుండా అక్రమంగా డబ్బులు వసూలు చేసేవాడు నిన్న ఇదే తరహాలో బెదిరించి 1500 డబ్బులు డిమాండ్ చేయగా రాములు 900 ఇచ్చినాడు ఇంకా ఇవ్వాలని డిమాండ్ చేసి, కక్షకట్టి రాములు వాళ్ళ కోడలు ను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు బలవంతంగా తీసుకొని వచ్చాడు.




అసలు లక్క జాన్సన్ అనే హెడ్ కానిస్టేబుల్ బలవంతంగా ఒక స్త్రీ అని చూడకుండ, ఎలాంటి ఆధారాలు లేకుండా ఏ విధంగా స్టేషన్ కు తీసుకొని వస్తాడు, ఇట్టి హెడ్ కానిస్టేబుల్ కు పై అధికారుల అండ దండాలు లేనిదే ఇదంత చేస్తాడా.? ఇలాంటి కార్యకలాపాలు చాలా ఉన్నాయి ఇందులో ఎక్సైజ్ సిఐ వినోద్ రాథోడ్ పాత్ర ఉన్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది అని ఆరోపించారు గతంలో బెల్ట్ షాపుల గురించి ఎక్సైజ్ %జ×% పై ఆరోపణలున్నాయి ఇప్పటికైనా ఇట్టివిషయంపై పై అధికారులు స్పందించి వెంటనే వీరిద్దరిని సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ రయీస్, ఖాజా అజీమ్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, బర్ల వంశీ, షేర్ రాజు మరియు పాపేష్ తదితరులు పాల్గొన్నారు.

# భజనలు చేయడం వలన మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుంది

**- ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త శ్రీ రాఘవేంద్ర స్వామీజీ వెల్లడి**

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 03 :




నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధి వేల్పూర్ రెవెన్యూ శివారులో గల శ్రీ గోవిందసాయి దివ్య యోగాశ్రమం, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలోని గోవిందగిరి కళ్యాణ మండపంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అఖండ గురునామ సప్తహ స్మరణ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు గురువారం అఖండ భజనలకు శ్రీకారం చుట్టారు. ఉదయం పూట అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున బెంగళూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీ రాఘవేంద్ర స్వామీజీ జ్యోతి ప్రజ్వలన చేసి, కాషాయ ధ్వజాన్ని ఆవిష్కరించి నరికేళం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి రాఘవేంద్ర స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. రాఘవేంద్ర స్వామీజీ మాట్లాడుతూ... భజనల వలన మనసు, నాడీ వ్యవస్థ ఉత్తేజితం అవుతాయి. సామూహిక భజనల వలన తాత్కాలికంగా సమస్యలన్నీ మరచి మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుంది. అలసటను మరచిపోయి నూతన ఉత్తేజం పొంది ఉత్సాహవంతులు అవుతారు. పాటలకు అనుగుణంగా తాళం వేయడం,
పాడేవారితో గొంతు కలిపి భక్తి
పారవశ్యంలో
ఓలలాడడం ద్వారా మానసిక ఆనందంలో మునిగి తేలుతారు. భజనల వలన హృదయస్పందన బాగుంటుంది. గుండె పనితీరు మెరుగుపడుతుంది. రెండు చేతులూ కలవడం వలన నాడులు ఉత్తేజితమవుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మనసుకు ఉపశమనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజారపు గంగామణి– బాలరాజు, ఇరుపాజి కళావతి– దామోదర్ గౌడ్, అబ్బగోని జగదీశ్వర్ గౌడ్, కూశన్న యమున– నర్సయ్య, నోముల సులోచన– గంగారెడ్డి, కొండ స్వరూప– అశోక్ గౌడ్, కుంట సువర్ణ– సాయరెడ్డి, కాపర్తి లలిత– రమేష్ గుప్తా, కోరెం అరుణ– నర్సాగౌడ్, గడ్డం మల్లేష్ దంపతులు, పద్మిని– మహేందర్, రాజారపు కవిత– బాల సతీష్, ఆలయ అర్చకుడు అనురాగ్ పాండే, దమ్మాయి లక్ష్మి, కార్యక్రమ సమన్వయకర్త కంకణాల రాజేశ్వర్, పిట్టల సందీప్, కండక్టర్
నర్సయ్య, కేశపురం సుమన్, చంద్రశేఖర్ గౌడ్, వడ్నాల రమేష్, సాయి సేవకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల భారీ నుండి నెమలిని కాపాడిన స్థానికులు



మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 03 :

మహబూబాబాద్ జిల్లా నరసింహులు పేట మండల కేంద్రంలో నీ ఊరగుట్ట సమీపంలో జాతీయ పక్షి నెమలిని ఊర వెంబడించాయి దగ్గరలో చెను పని చేస్తున్న స్థానికులు గమనించి ఊర కుక్కల బారినుండి నెమలిని కాపాడారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు అనంతరం పోలీసులు అటవీశాఖ అధికారులకు సమాచారమివ్వడంతో తీసుకెళ్ళి సమీప అడవిలో వదిలినట్లు తెలిపారు,కుక్కల భారీ నుండి కాపాడిన స్థానికులను అధికారులు అభినందించారు

# విధ్వంసం నుండి సుపరిపాలనకు తొలి అడుగు

- **ఒంటిమిట్టలో టిడిపి నేతలు**




వైసిపి విధ్వంసం పాలను నుండి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సుపరిపాలనకు తొలి అడుగు పడిందని తెలుగుదేశం పార్టీ నేతలు వెల్లడించారు ఒంటిమిట్ట మండల కేంద్రం ఆంధ్ర భద్రాద్రి శ్రీ కోదండ రాముని సన్నిధి నుంచి సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమం గురువారంనిర్వహించారుటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు రాజంపేట టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కుంభకోణాల ప్రభుత్వానికి ప్రజలు గుడ్ బై చెప్పారన్నారు కూటమి ప్రభుత్వ హయాంలో సుపరిపాలనకు బీజంపడిందన్నారు సుపరిపాలనకు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలన లో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ఇంటింటికి చేరాయి అన్నారు. రాష్ట్ర కల్లుగీత కార్మిక శాఖ మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మాట్లాడుతూతల్లికి వందనం ఊహించిన విధంగా ఇంట్లో ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉన్నా అందరికీ డబ్బులు పడడంతో వారి కుటుంబాల్లో సంతోషాలు అవధులు దాటాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి హరి ప్రసాద్ మాట్లాడుతూఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం కానుంది అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలు పేదరికం లేని రాష్ట్రంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రకాపుకార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటిమిట్ట మండలంలో కూటమి అభ్యర్థులను గెలిపించి తెలుగుదేశం పార్టీకి బహుమతిగా అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి నల్ల గొండు వెంకటసుబ్బారెడ్డి సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కట్టా నారాయణతెలుగుదేశం పార్టీ నాయకులు బండారు నటరాజు పామూరు సుబ్రమణ్యం మామిళ్ల ఈశ్వరయ్య మోదుగుల నరసింహులు రేవిళ్ల బాల మునయ్య దిలీప్ బిబి రమణ బోగా శంకరయ్య వెంకటరమణ కట్టా వెంకటరమణ వినోద్ రెడ్డి ప్రతాపరెడ్డి మౌలాలి చౌడయ్య దత్తాత్రేయులు మదన్ తులసికట్టా విశ్వనాథ్ షేక్ షఫీ ఉల్లా సత్తార్ మరియు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మాధవరం కస్పాలో పర్యటించిన శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, సుగవాసి బాలసుబ్రమణ్యం లు..

- **ఈ ఏడాదిలో టమోటా, కర్బూజా,దోస పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టాల పాలు..**
- **మామిడికి ధరలు లేక తోటల్లోనే వదిలేసామంటూ నేతల ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన రైతన్నలు.**
- **వైఎస్ఆర్ సిపి కార్యకర్త దర్బార్ బాష కుమారుల హకీకా కార్యక్రమంలో పాల్గొన్న నేతలు...**





రాయచోటి మండలం మాధవరం కస్పాలో శుక్రవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి లు పర్యటించారు. ఆత్మీయ అనురాగాలతో, పేరుపేరునా పలకరించి, ప్రజల కష్ట సుఖాలను ,యోగ క్షేమాలను తెలుసుకున్నారు. రైతులు, ప్రజలతో మమేక మయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అదును దాటి పోతున్నా సరైన వర్షాలు లేవని వారి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ,కూలీ పనులు తగ్గాయని, పాల రేట్లు తగ్గాయని వివరించారు. ఈ ప్రభుత్వంలో రైతు భరోసా పెట్టుబడి నిధులు అందక రైతులము చాలా ఇబ్బందులు పడుచున్నామంటూ నేతల రెడ్డి ఎదుట రైతన్నలు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.జగన్ ప్రభుత్వంలో ప్రతి ఏటా రైతు భరోసా డబ్బులు అందేవని, పంటలు నష్టపోతే ఇన్ పుట్ సబ్సిడీ, పంటల బీమా అందేదని, ఈ కూటమి ప్రభుత్వంలో సంవత్సరం దాటిపోయినా రైతు భరోసా ఇవ్వడంలేదన్నారు. పంటలు నష్టపోయిన ఎటువంటి పరిహారం రాక ఎన్నో ఇబ్బందులును ఎదుర్కొంటున్నామన్నారు. ఈఏడాది లోనే మామిడి టమోటా, కర్బూజా, దోసతదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టాలను మూటగట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి కాయలకు ధరలు లేనందున తోతాపురి, నీలం తదితర రకాలను తోటల్లోనే వదిలేసామని, అవి కళ్లెదుటే రాలి కుళ్ళిపోతున్న పరిస్థితులను తామెప్పుడూ చూడలేదని రైతులు వివరించారు. మామిడి కి గిట్టుబాటు ధరలు కల్పించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 20 వేలు పరిహారం చెల్లించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని, రైతులకు,ప్రజలకు ఎల్లవేళలా తోడుంటామని శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, బాల సుబ్రమణ్యంలు భరోసా ఇచ్చారు. మాధవరంగ్రామంలోని షేక్ దర్బార్ బాషా పిల్లల హకీక వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి ,రమేష్ రెడ్డి, బాల సుబ్రమణ్యం లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు దివాన్, ఎంపిటిసి లు రామ్మోహన్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ నాయుడు, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి, ఉప సర్పంచ్ జయ, కౌన్సిలర్ కసిరెడ్డి నరసింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్, సుధ, ఇర్షాద్, భుట్టో,రామ్మోహన్ రెడ్డి, రెడ్డి, భాస్కర్, షేక్ గౌస్ రఘురామి రెడ్డి,పీర్,గౌస్ అలీ,అల్లా బక్ష్, ఖలీల్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగు కొరకు అదును లో పదును కోసం ఎదురుచూపులు చూస్తున్న రైతన్న..

- **రెండేళ్లుగా వర్షాలు లేక సేద్యంపై ఆసక్తి కనపరచని రైతన్నలు ....**
- **ధరలు లేక కుదేలైన మామిడి రైతులు ...**
- **పట్టించుకోని కూటమి ప్రభుత్వం ..**





రెండేళ్లుగా వర్షాలు లేక రైతులు సేద్యంపై ఆసక్తి చూపకపోవడంతో పాటు ఈ ఏడాదిలోని ఈ మాసం లో మరో పది రోజుల్లోపు వర్షాలు సమృద్ధిగా కురువకపోతే ఖరీఫ్ సాగు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని పలువు రైతులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఎదుట వాపోయారు. గురువారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , ఉప ఎంపీపీ సమరసింహ రెడ్డి లతో పాటు పలువురు మండలంలోని రైతులు వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు శ్రీకాంత్ రెడ్డిని కలిసి ఈ ప్రాంత రైతుల పరిస్థితులను వివరించారు. మృగశిర, ఆరుద్ర కార్తులు వెళ్లిపోయి రెండు రోజుల్లో పెద్దపుష్యాల కార్తె రానుండడం తో రైతులు అదునులో పంటలు సాగు చేసుకోవడం కొరకు పదును పాటి వర్షం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పూర్తిగా వర్షాభావం ఏర్పడడంతో రైతులు పంట సాగు పై పెట్టుబడులు పెట్టడానికి కూడా వెనకాడుతున్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయని ఆయన అన్నారు. గత దశాబ్ద కాలంనుండి పోలిస్తే ఈ రెండేళ్లతో పాటు ఈ ఏడాది కూడా వర్షాలు ముఖం చాటేయడంతో 40 శాతం పైబడి రైతులు సాగు చేయడంపై మక్కువ చూప లేక వెనకాడుతున్నారన్నారు. ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో తిండి గింజలు కూడా లేని దుర్భిక్ష పరిస్థితులు దాపురించే అవకాశాలు లేకపోలేవన్నారు.దోస, కర్బూజా, టమోటా, మామిడి నేరేడు ఇలా పండ్ల తోటలపై ఆశలు పెట్టుకున్న రైతులు ఈ రెండు, మూడేళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేక తోటల్లోనే వదిలేయడం తో రైతులు పూర్తిగా నష్టాలబాటలో పడ్డారన్నారు.మామిడి రైతుల దయనీయ పరిస్థితి చూస్తుంటే చలించిపోయామని అన్నారు. మామిడి సాగు చరిత్రలో ఇంత అధ్వాన్న పరిస్థితులు చూడలేదని నియోజకవర్గం లోని రైతులు తన ఎదుట వాపోయారన్నారు. ఈ ఏడాది అల్లనేరేడు సాగు చేసుకున్న రైతులు పంట పక్వానికి వచ్చే సరికి ధరలు లేక చెట్లకే వదిలేసుకోవాల్సిన దుస్థితి నెలకొనడంతో చెట్లకే వదులుకోవాల్సి వచ్చిందని అన్నారు. వేరుశనగ పంట సాగు ప్రస్తుతం ఎక్కడ కూడా ఆనవాళ్లు కనిపించే పరిస్థితి లేని రోజులు చూస్తున్నామంటే రైతన్న పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో ఇట్టే అర్థమవుతుందన్నారు. వరి నారుకు కూడా బోరు, బావుల్లో నీళ్లు లేని పరిస్థితి కి కరువు ఛాయలు అలుముకున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతులపై దృష్టి సారించి రైతులకు వడ్డీ లేని వ్యవసాయ రుణాలతో పాటు , మామిడి రైతుకు నష్టపరిహారం రూపంలో చేయూతను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మైనార్టీ నాయకులు అలీ షేర్, సాహెబ్, జాకీర్, బాబ్జాన్, ఖదీర్, వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, మోహన్ కుమార్, నాగేంద్ర బాబు, నాగశేషా రెడ్డి, పలువురు మైనార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి .. ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ , మైనార్టీ నాయకులు చాన్ బాషా ను గురువారం ఎంపీపీ సుదర్శన్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకోన్నారు.

# జిల్లా బీసీ గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారిగా బీసీ అధికారిని నియమించాలి...

- **గురుకులాల సెక్రటరీకి వినతిపత్రం అందజేసిన బీసీ విద్యార్థి యువజన సంఘాల నాయకులు..**



నల్లగొండ జిల్లా బీసీ గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారిగా బీసీ అధికారిని నియమించాలని బీసీ యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేసారు.ఇట్టి విషయమై బీసీ గురుకులాల సెక్రటరీ బడుగుల సైదులును మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు,ఇట్టి సందర్భంగా బీసీ విద్యార్థి సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జిడయ్య యాదవ్ మరియు బీసీ యువజన సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ లు మాట్లాడుతూ ప్రస్తుత జిల్లా ఆర్ సి ఓ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఆఫీసుకు రాకుండా సామాన్య ప్రజలు ఆఫీసుకు వస్తే కలవకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు,అదేవిధంగా బిసి గురుకుల సొసైటీలో రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ రెగ్యులర్ ఉద్యోగాలలో రోస్టర్ పద్ధతిని పాటించకుండా బీసీ అభ్యర్థులకు దక్కాల్సిన వాటా దక్కకుండా అన్యాయం జరిగిందని తక్షణమే అక్రమంగా రిజర్వేషన్ కు మించి నియమించబడ్డ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించి బీసీ అభ్యర్థులకు న్యాయం చేయాలని బీసీ గురుకుల సెక్రటరీ ని కోరామని తక్షణమే స్పందించిన బీసీ గురుకులాల సెక్రటరీ తగిన చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టుగా తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిళ్ల సతీష్,చిలకల మురళి,చీమట రవి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగయ్య హత్య ప్రభుత్వ హత్య

- **హత్యలు చేయడంలో చంద్రబాబు నెంబర్ వన్**
- **బాబు గారు తప్పుడు కేసులు పెట్టడం మానేయండి**
- **వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికారి ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**



కుటమి ప్రభుత్వం వచ్చి 13 నెలల కాలం అవుతున్న ప్రజా సంక్షేమం మరిచారు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తూనే ఉన్నాదీ అని వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పల్నాడు యాత్రలో భాగంగా సింగయ్య అనే అతను ఇతర వెహికల్ తగిలి పడిపోగా అక్కడ ఉన్న ప్రజలు హాస్పిటల్ కి తీసుకెళ్దాం అని చెప్పగా పోలీసువారు వద్దు అంబులెన్స్ కు ఫోన్ చేశాము అంబులెన్స్ వస్తుంది మీరెవరు తీసుకు వెళ్ళవలసిన అవసరం లేదని పోలీసులు చెప్పి అంబులెన్స్ ఎక్కించారు సింగయ్య ఫోన్ దొరా తన భార్యతో నాకు కారు తగిలింది నేను హాస్పిటల్ కి వెళుతున్నాను అని ఫోన్ ద్వారా తన భార్యకు యోగక్షేమాలు తెలియజేశారు అంత బాగా ఉంది అని అతను హాస్పిటల్ పోయేలోపు ఎలా చనిపోయారు సింగయ్య దీని మీద నిదానిద్దారాలు తేల్చాలి ప్రభుత్వం సిబిఐ ఎన్క్వైరీ వేసి సింగయ్య హత్య వెనకాల ఉన్న కుట్రను బయటికి తీయాలి కేవలం జగన్మోహన్ రెడ్డి గారిని ముద్దాయిని చేయాలని సింగయ్యను హత మార్చారు జగన్మోహన్ రెడ్డి గారిని కేసులో ఇరికిచ్చేదానికి ఒక నిండు ప్రాణం తీయాలి చంద్రబాబు గారు ఎలాగైనాడు జగన్మోహన్ రెడ్డి గారిని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నాడు చంద్రబాబు నాయుడు గారు నిజానికి మొదటి ముద్దాయి చంద్రబాబు గోదావరి పుష్కరాల్లో పబ్లిక్ సిటీ కోసం 29 మందిని హతమార్చారు ఇరుకు సందుల్లో మీటింగ్లు పెట్టి ఎనిమిది మందిని హత్య చేశారు వైకుంఠ దర్శనానికి వెళ్లగా క్యూలైన్లలో ఆరు మందిని తొక్కించి చంపించారు వీటన్నిటిని చంద్రబాబు నాయుడు మీద ఎందుకు కేసు కట్ట కూడదు అతనినీ ఎందుకు ముద్దాయి చేయకూడదు చంద్రబాబు నాయుడు గారినీ.. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు వెళ్లడాన్ని అడ్డుకొని ఎలాగైనా అడ్డుకోవాలని కుట్ర చేశారు కూటమి నేతలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా బలమున నాయకులు ప్రజాబలం చేసి ఉరవలేకనే కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నాది కూటమి ప్రభుత్వంలో బాబు గారు చెప్పినట్టు చేయలేకపోగా కొందరు ఐఏఎస్ అధికారులను ఇబ్బందులకు గురి చేసి వారే తనంతట తాను రాజీనామాలు పెట్టి వెళ్లిపోయే పరిస్థితి ఉంది ఆంధ్ర రాష్ట్రంలో ఐఏఎస్ ఐపీఎస్ లకే తలనొప్పిగా మారిందంటే కూటమి ప్రభుత్వం ఎంత దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారో ప్రజలంతా కూడా గమనిస్తున్నారు భవిష్యత్తులో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలంతా సంసిద్ధమవుతున్నారు పదుల సంఖ్యలో ఇంతమందిని హత్య చేసిన చంద్రబాబు నాయుడుకి తప్పకుండా ఈ పాపాలను తగులుతాయి పశ్చాతాపడే రోజులు వస్తాయి వీటన్నిటికీ శిక్ష మానవుడు వేయలేకపోయినా కూడా దేవుడనేవాడు తప్పకుండా విధిస్తాడు అని చనిపోయిన వాళ్ళ బంధువులందరూ కూడా వేడుకుంటున్నారు ఇకనైనా చంద్రబాబు నాయుడు రెడ్ బుక్కు రాజ్యాంగం పక్కనపెట్టి ప్రజా సంక్షేమ వైపు మొగ్గు చూపాలని కోరుతున్నాం అని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిభ్యుల విజయభాస్కర్ అన్నారు..

## ఎస్ టి...ఎస్ సి ల పై దాడులు అమానుషం

జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఒక ఎస్సి కుటుంబాన్ని అజయ్ కుమార్ అతని భార్యను మహిళ అనికూడా చూడకుండా రవిక చించి చీరను చించి లాగి అమ్మనా బూతులు తిడుతూ వాళ్ళని కొట్టరు ఇంత దారుణంగా తయారైనది కూటమి ప్రభుత్వంలో ఎస్టీ ఎస్సీ ల పైన దాడులు చేస్తున్నారు కూటమి నాయకులు ఇకనైనా ఈ దాడులు ఆపకపోతే ఎస్టీ, ఎస్సీ లత ఏకమై చంద్రబాబుకు కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతున్నామని హెచ్చరించారు జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్. మేధావుల సంఘం అధ్యక్షులు జానం రవీంద్ర యాదవ్. వైఎస్సార్ సీపీ నాయకులు శివశంకర్. శివారెడ్డి. పలువురు పాల్గొన్నారు

# కొయ్యలగూడెం వాసి కి అరుదైన అవకాశం

- **బి జే పి జాతీయ కౌన్సిల్ సభ్యులు గా నిర్మల కిషోర్**



భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు కొయ్యలగూడెం గ్రామానికి చెందిన శ్రీమతి బొల్లిన నిర్మల కిషోర్ కి భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలుగా నియమితులైన సందర్భంగా వారి స్వగ్రామానికి వెళ్లి పార్టీ నాయకులు చిటికిన రమేష్ వీరవరపు నివాస్ లు సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులను ఎన్నుకునే అవకాశం అదృష్టం కొయ్యలగూడెం వాసి నిర్మల కిషోర్ రికి దక్కటం మెట్ట ప్రాంతం మరియు కొయ్యలగూడెం గ్రామం అదృష్టంగా భావిస్తూ నిర్మలా కిషోర్ కి శుభాకాంక్షలు తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో చిటికిన రమేష్ వీర వరపు నివాస్ పాల్గొన్నారు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు కాంక్షించారు.




# పులిని వేటాడే బెబ్బులి

## అదిరిపోయేలా హరిహరవీరమల్లు ట్రైలర్

పవన్ ఫాన్స్‌కు పండగే పండగ. హరిహర వీరమల్లు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. దాదాపు మూడు నిమిషాల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్ పవన్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పట్టేలా.. విజువల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మేకర్స్ ముందు నుంచి చెబుతున్నట్టుగా.. అద్భుతమైన విజువల్స్‌తో హరిహర వీరమల్లు ట్రైలర్ అదిరి పోయింది. మూడే మూడు డైలాగ్స్‌తో సినిమా కథను చెప్పేశారు. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం, ఈ దేశ శ్రమ బాద్‌షా పాదాల కింద నలిగిపోతున్న సమయం, ఒక వీరుడు కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం.. అంటూ మొఘలులను ఎదురించిన వీరుని కథే హరిహర వీరమల్లు కథ అని చెప్పేశారు. కోహినూర్ డైమండ్ అంటూ పవన్‌కి ఇచ్చిన ఎలివేషన్ పీక్స్ అనే చెప్పాలి. పవర్ స్టార్ చెప్పిన డైలాగ్స్ బాగున్నాయి. పులిని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ.. పవన్ చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా ఉంది. అలాగే.. మన దేశ ప్రధాని మోదీ పవన్ గురించి చెప్పిన 'యే పవన్ నహీ ఆంధీ హై' డైలాగ్‌ను ట్రైలర్‌లో హైలెట్ చేశారు. విలన్ బాబీ డియోల్ చేత.. ఆంధీ వచ్చేసింది అంటూ ఎలివేషన్ ఇచ్చారు. ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్‌ను పవర్ ఫుల్‌గా చూపించారు. ఇక పవన్ లుక్, యాక్షన్, విజువల్ పరంగా ట్రైలర్ అదరహో అనేలా ఉంది. కాకపోతే.. కొన్ని ఫ్రేమ్స్‌లో సీజీ వర్క్ పై ఇంకాస్త దృష్టి పెట్టాల్సింది. కానీ పీరియాడికల్ సెటప్ మాత్రం అదిరిపోయింది. నిర్మాత ఏ.ఎం.రత్నం పెట్టిన బడ్జెట్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తోంది. హీరోయిన్ నిధి అగర్వాల్‌కు మంచి పాత్ర పడినట్టుగా ఉంది. ఆస్కార్ విన్నర్ ఎంఎం. కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. మొత్తంగా.. పవన్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా ఉంది ఈ ట్రైలర్. ఇక్కడితో సినిమా పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. వీరమల్లు విధ్వంసం ఎలా ఉంటుందో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు అభిమానులు. మరి హరిహర వీరమల్లు ఎలా ఉంటుందో తెలియాలంటే.. జులై 24 వరకు వెయిట్ చేయాల్సిందే

# రామాయణం ఎప్పటికీ ఆదరణీయ కావ్యం

## బాలీవుడ్ రామాయణ గ్లింప్స్ విడుదల



యుగాలు మారినా.. తరాలు మారినా.. విన్న ప్రతిసారీ భక్తిభావంతో ఓలలాడించే కావ్యం రామాయణం. ఇప్పుడీ కథను బాలీవుడ్ 'రామాయణ' సినిమాగా మన ముందుకు తెస్తోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు; విష్ణువు.. రక్షించే దేవుడు; శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ.. రామాయణం మన వాస్తవం.. మన చరిత్ర' అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇక ఇందులో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ దేఓల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ పై ఎన్నో రామాయణ కథలు సినిమాలుగా వచ్చి సూపర్ హిట్ గా నిలిచాయి. ఇంకా మరెన్నో సినిమాలు వస్తూనే ఉంటయి. అందుకే రామాయణం ఎపిక్. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా బాలీవుడ్ లో రామాయణ ఇతిహాసంలో 'రామాయణ' అనే సినిమా వస్తుంది. ఇక ఈ కథలో కీలకమైన రావణాసురిడి పాత్రలో కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నాడు. ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా స్టార్ట్ అయిన ఈ సినిమా షూటింగ్ చకచక జరుగుతోంది. కానీ ఈ సినిమాకు సంబంధించి కనీసం ఒక పోస్టర్ ను కూడా రిలీజ్ చేయలేదు మేకర్స్. రణబీర్ రాముడు పాత్రలో నటిస్తుండడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇన్ని రోజులు ఈ సినిమా ఎలా ఉంటుందా అని ఎదుచూసిన మేకర్స్ చిన్న పాటి గ్లిమ్స్ తో వీడియో రిలీజ్ చేసారు. ఎవరెవరు ఏ ఏ పాత్రలు పోషిస్తున్నారో తెలియాజేస్తూ చివరిలో యష్ ను లుక్ ను చూపిస్తూ ఎండ్ లో రాముడుగా రణబీర్ ఎంట్రీ ఫ్రేమ్ ఓ రేంజ్ లో ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే రామయణ ఇంట్రడక్షన్ ఊహించిన దానికి మించి ఉండబోతుందని తెలుస్తోంది. ఏ ఆర్ రెహమాన్ మ్యూజిక్ టాప్ క్లాస్ ఉంది. భారీ బ్జడెట్ పై తెరకెక్కుతున్న ' రామాయణ' ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా రిలీజ్ కానుంది. సెకాండ్ పార్ట్ ను 2027 దీపావళికానుకగా రిలీజ్ చేస్తామని తెలిపారు.




# హక్కుల కోసం పోరాడే తల్లి పాత్రే..మైసా

ప్రస్తుతం ఇండస్ట్రీలో వరుస హిట్లతో దూసుకెళ్తున్న స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న 'యానిమల్', 'పుష్ప 2', 'ఛావా' ఇలా బ్లాక్ బస్టర్ హిట్లతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇక ఆమె తాజాగా నటించబోతున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మైసా. ఈ ప్రాజెక్టు నుంచి రష్మిక ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో విపరీతమైన హైప్ క్రియేట్ అవుతుంది. ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా రక్తంతో ముఖం, చేతిలో ఆయుధం, ముక్కుపుడకతో ఆమె లుక్ చూసి అంతా షాక్ అయ్యారు. 'ధైర్యం ఆమె బలం..ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి..' అంటూ ఇచ్చిన హైప్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక..'మైసా' అనే టైటిల్ అనౌన్స్ చేయగానే అందరిలోనూ ఓ ఆసక్తి నెలకొంది. అసలు మైసా అంటే ఏంటనే ప్రశ్నలు మొదలు అయ్యాయి. రష్మిక లుక్‌కు ఈ పేరుకు సంబంధం ఏంటి? అంటూ సోషల్ మీడియాలో పెద్ద చర్చే సాగింది. అయితే 'మైసా' అనే పదం వివిధ భాషల మూలాల నుంచి తీసుకున్నారు. స్వీడిష్, అరబిక్, జపనీస్, జార్జియన్ భాషల్లో 'మైసా' అనే పదానికి 'తల్లి' అని అర్థం. స్వేచ్ఛా భావాలతో, సహజ నాయకత్వంలో ముందుకు సాగిన ఓ సాహసవంతురాలి పాత్రకు ఇది సరైన టైటిల్ అని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో రష్మిక వారియర్ మదర్ కనిపించనున్నారు. గోండు తెగల పటిష్ఠమైన సామాజిక నేపథ్యం ఆధారంగా ఈ కథ సాగనుంది. ఈ తెగల హక్కుల కోసం పోరాడే ఓ తల్లిగా, నాయకురాలిగా రష్మిక పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. ఆమె పాత్రలో ఉన్న తీవ్రత, ఎమోషన్‌ను ఫస్ట్ లుక్ స్పష్టంగా

# ధనుష్ అత్యుత్తమ నటుల్లో ఒకరు

## 'తేరే ఇష్క్ మే గురించి కృతి సనన్



కోలీవుడ్ హీరో ధనుష్ తన నటనతో ఇప్పటికే తమిళ ప్రేక్షకుల మనసులు గెలుచుకోగా.. అతని టాలెంట్ అక్కడే ఆగలేదు.. బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లోనూ చక్కటి నటనతో తిరుగులేని మార్కెట్ సంపాదించు కున్నారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా, 'రాంజనా', 'అత్రంగి రే' తర్వాత ధనుష్ ఆనంద్ కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది. తాజా అప్డేట్ ప్రకారం ఈ సినిమా షూటింగ్ పూర్తి అయిందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా కృతి సనన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ షేర్ చేస్తూ ధనుష్‌పై ప్రశంసల జల్లు కురిపించింది. నేను ఇప్పటి వరకు కలిసి పనిచేసిన అత్యుత్తమ నటుల్లో ధనుష్ ఒకరు. అతనితో పని చేయడం సంతోషంగా ఉంది. ఈ జర్నీ ఎంతో స్పెషల్‌గా మిగిలిపోతుంది' అని పేర్కొంది. అలాగే, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ గురించి కూడా ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.. 'ఈ సినిమాకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు సర్. ఇది ఓ రోలర్ కోస్టర్ రైడ్‌లా వేగంగా పూర్తయిపోయింది' అని తెలిపింది. ఇది ధనుష్, కృతి సనన్ జంటగా నటిస్తున్న మొదటి సినిమా, అందుకే ఈ కాంబినేషన్‌పై అభిమానుల్లో మంచి క్యూరియాసిటీ నెలకొంది.

# విడుదలవుతున్న తమ్ముడు

## తమ్ముడు ప్రమోషన్లకు దూరంగా నితిన్

రాబిన్‌హుడ్ తర్వాత నితిన్ నుండి వస్తోన్న మూవీ తమ్ముడు. వేణు శ్రీరామ్ దర్శకుడు. ఈ శుక్రవారం థియేటర్లలోకి రాబోతుంది. ఈ సినిమాతో నితిన్ బౌన్స్ బ్యాక్ అవుతాడని మేకర్స్ గట్టిగానే చెబుతున్నారు. కానీ నితిన్ మాత్రం సైలెంట్‌గా స్మైల్ ఇస్తున్నాడు. చెప్పాలంటే పెద్దగా ప్రమోషన్లలో పార్టిసిపేట్ చేయడం లేదు. మరి ప్రమోషన్ల సంగతేంటీ అంటే వాటిని మేకర్స్‌తో పాటు హీరోయిన్స్ భుజానకెత్తుకున్నారు .సినిమా ఎనౌన్స్ మెంట్ నుండి రిలీజ్ వరకు మేకర్లతో పాటు భుజాన వేసుకుని చేస్తున్నారు హీరోయిన్స్. హాయ్, బై చెప్పామా అని కాకుండా అవసరమైనప్పుడల్లా లయ, వర్ష బొల్లమ్మ, స్వసిక, సప్తమి గౌడలు తమ్ముడు టీమ్‌కి అండగా నిలుస్తున్నారు.




దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి ప్రమోషన్లను చేస్తున్నారు. తమ్ముడు ఎనౌన్స్ మెంట్ నుండి ప్రీ రిలీజ్ ఈవెంట్స్ వరకు వరుస ఇంటర్వ్యూలు, ప్రచారాల్లో పాల్గొంటున్నారు. మరి ఈ ప్రమోషన్లు ఎంత వరకు వర్కౌట్ అయ్యాయి అంటే సినిమాపై గట్టి బజ్ నడిచేలా ఇంపాక్ట్ క్రియేట్ చేయగలిగాయి. తమ్ముడు అటు దర్శకుడికి, ఇటు హీరోకి చాలా కీలకం. అలాంటిది నితిన్ ప్రమోషన్స్ ఏ లెవల్లో చేయాలి.. కానీ కామ్‌గా ఉంటున్నాడు. దీనికి కారణం రాబిన్ హుడ్ డిజాస్టర్. హిట్ కాంబోలో తెరకెక్కిన రాబిన్ హుడ్‌పై ఎన్నో హోప్స్ పెట్టుకున్నాడు నితిన్. ఆ సినిమా ప్రమోషన్స్ లో ఎక్కడ చూసినా నితినే కనిపించాడు. కానీ ఆ సినిమా డిజిస్టార్ తో ఒక్కసారిగా డీలా పడిపోయాడు. ఇప్పుడు ప్రమోషన్లకు దూరంగా ఉండటానికి ఇదే కారణమంటున్నారు.